www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024





# సినిమాల్లో కులం కంపు






# సినిమాల్లో కులం కంపు

ఏ కులమూ నీదంటే గోకులము నవ్వింది.. మాధవుడు, మానవుడు నాకులేలెమ్మంది.. ఓ మహాకవి రాసిన అద్భుత వ్యాక్యం ఇది. ఏ కులం నీదని అడిగితే గోకులము నవ్వింది.. దీనిలో నిగూఢార్ధం కూడా ఉంది. గోకులం అంటే కృాఎష్ణని ఊరు మాత్రమే కాదు గో అంటే ఆవు (పశువు) కులం నవ్వింది.. అంటే కులం అడిగితే పశుకులం కూడా నవ్వి.. దేవుడు, మానవుడు (మనిషి) మా కులమే అని అర్థం. ఇప్పుడు ఇదంతా ఎందుకంటే సినిమాల్లో కులాల ప్రస్తావన కీలకమవుతుంది. కులాల చుట్టే కథను నడిపిస్తున్నారు.

సినిమాల్లో కులాల కథలు ఇప్పుడేమీ మొదలు కాలేదు. బ్లాక్ అండ్ వైట్ తెరపైనే నుంచి ఉన్నాయి. 1938లో 'మాల పిల్ల' సినిమాకు గూడవల్లి రామబ్రహ్మం దర్శకత్వం వహించారు, ఈ చిత్రం నీటి వినియోగం మరియు ఆలయ ప్రవేశంపై బ్రాహ్మణులు మరియు దళితుల మధ్య గ్రామంలో ఉద్రిక్తతలతో వ్యవహరిస్తుంది. అయితే, తర్వాత ప్రధాన పాత్రధారుల మధ్య సంబంధం, ఒక మాల స్త్రీ మరియు ఒక బ్రాహ్మణ వురుషుడు ఇద్దరూ కలిసి పారిపోయారు, ఇది వర్గాల మధ్య ఉద్రిక్తతను సృాఎష్టిస్తుంది. అయితే, చివరికి, దళితులు ప్రధాన వూజారి భార్యను అగ్ని ప్రమాదం నుండి రక్షించడంతో శాంతి భావం ఏర్పడుతుంది. దీని తరువాత ప్రధాన వూజారి తన హృాదయాన్ని మార్చుకున్నాడు మరియు మాల (షెడ్యూల్డ్ కులం) మహిళతో తన కొడుకు వివాహాన్ని ఆమోదించాడు మరియు వారి గ్రామ దేవాలయంలోకి దళితుల ప్రవేశంతో చిత్రం ముగుస్తుంది.




ఆ తర్వాత వచ్చిన సినిమా సప్తపది. సమాజంలో కట్టుబాట్లు, ఛాంధస భావాలు బలంగా ఉన్న ఆరోజుల్లోనే కళాతపస్వి కె.విశ్వనాథ్ తెగించి తీసిన కళాఖండం సప్తపది. ఈ సినిమా ద్వారా సమాజంలో ఉన్న అసమానతల్ని ఎత్తిచూపారు విశ్వనాథ్. కేవలం కులాల ప్రస్తావన మాత్రమే కాకుండా అప్పటికే పెళ్లయిన యువతికి మరో పెళ్లి చేయాలనే హేతువాద ఆలోచన కూడా ఈ సినిమాలో ఉంది. ఇది 51ఏళ్ల నాటి సినిమా అంటే ఇప్పటికీ నమ్మలేరు ప్రజలు. ఇప్పుడున్న జనరేషన్లో సామాజీక అంశంతో వస్తున్న సినిమాలు ఎంతగానో వ్యతిరేకత మూటగట్టుకుంటుండగా.. ఈ కథను ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా విశ్వనాథ్ నడిపిన తీరు అద్భుతమే.

## కథ లేని కథ

మన దగ్గర కథలు లేవు అని గట్టిగా ఆలోచిస్తే.. నవలలు కథలు అవుతాయి.. ఆ తరహా కథలే సినిమాలకు మూలం అవుతాయి. కానీ ఇక్కడి సినిమాకు రాజ్య



హింస నేపథ్యం తొణికిసలాడుతున్నది. దళితుల సమస్యలన్నీ రాజ్య హింస నుంచి వచ్చాయి.. కొన్ని కులాల తప్పిదాల కారణంగా వచ్చిన వెనుకబాటు నుంచి వచ్చాయి. అగ్ర వర్ణాలు తాము దిద్దుకోలేని తప్పులు చేయడం వలనే



వచ్చాయి. కానీ, కొన్ని సినిమాలను పూర్తిగా సామాజిక అంతరాలు కాకుండా పేద ధనిక అనే ఆర్థిక అంతరాలతో కూడా తెరకెక్కిస్తున్నారు.

నిజానికి, కుల వివక్షపై సినిమాలు తీస్తున్న దర్శకులు నేటి సమాజంలోని వివక్షను చూపించకుండా దశాబ్దాల కిందటి కాలం ఎందుకు ఎంచుకుంటున్నారు? ఉదాహరణగా కర్ణన్, అసురన్, పలాస, ఉప్పెన. కాంటెంపరరీ వివక్ష కథలే, ఇందులో ఒక వర్గాన్ని చెప్పకుండానే.. చూపించకుండానే చిన్నగా చూపిస్తున్నారు. అంతేకాదు.. 'దొరసాని' అనేది 2019 తెలుగు రొమాంటిక్ డ్రామా చిత్రం. కేవీఆర్మహేంద్ర నుంచి వచ్చిన ఈ సినిమాలో దొర రాజా రెడ్డి కుమార్తె దొరసాని దేవకి కథను చెబుతుంది, అతను తక్కువ కులానికి చెందిన పెయింటర్ కొడుకు రాజుతో ప్రేమలో పడతాడు.





చివరకు కులాన్ని ఒప్పుకోలేక ఇద్దరినీ కాల్చేస్తారు. ఇక, 2017లో వచ్చిన అర్జున్ రెడ్డి కూడా ఒక విధంగా కులాల మధ్య అంతరాలనే చూపిస్తుంది.

నిజానికి, ఇప్పుడు రాజకీయ పార్టీలు కుల ఆధారిత ఓటు బ్యాంకు రాజకీయాలలో మునిగి తేలుతున్నందున భారతదేశ రాజకీయాలలో పెద్ద వివాదంగా మారింది. కానీ, భారతీయ సినిమాలో అనేక సినిమాలు సంస్కరణవాద సూత్రాలతో వచ్చాయి. అయితే, కుల ఆధారిత పేర్లతో రూపొందించబడిన కొన్ని భారతీయ తెలుగు చలనచిత్రాలు కులాలను కించపర్చే విధంగానే ఉంటున్నాయి.

తాజాగా శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో రూపొందిని చిత్రం 'పెద్ద కాపు', ఈ పేరు చూస్తేనే సగం సినిమా అర్థమవుతుంది.

ఇక, సాయి పల్లవి మరియు నాగ చైతన్య నటించిన శేఖర్ కమ్ముల లవ్ స్టోరీ , బాక్సాఫీస్ వద్ద ఆకట్టుకున్నా.. ఇది కుల మరియు లింగ వివక్ష యొక్క సామాజిక సమస్యల చుట్టూ తిరిగే తెలుగు చిత్రం. ఈ చిత్రంలో నాగ చైతన్య దళిత క్రిస్టియన్ అయిన రేవంత్ పాత్రలో, సాయి పల్లవి అగ్ర కులానికి చెందిన మౌనిక పాత్రలో నటించారు. సానుభూతి, ఆదరించే వర్ణనలతో విసిగిపోయిన దళితులు.. అలాగే తెరపై కుల హింసకు సంబంధించిన దోపిడీ చిత్రణలు ఆవిష్కరించారు.

ఇలాగే రంగస్థలం (2018), ఉప్పెన (2021)లో దళితుడు కథానాయకుడిగా నటించిన

మిగతా 3వ పేజీలో...

2వ పేజీ తరువాయి...

చిత్రాలు వచ్చాయి. సినిమా నిర్మాతలు ప్రేక్షకుల నుండి సానుభూతిని రేకెత్తించడానికి ఇటువంటి ప్రయోగాలు చేస్తున్నారు. దళిత పాత్రలను స్పష్టంగా చూపిస్తూనే ఉంటారు. అంతేకాదు.. ఉప్పెనలో వైష్ణవ్ తేజ్ దళిత వ్యక్తిగా నత్తిగా నటించాడు. రంగస్థలంలో రామ్ చరణ్ తేజ వినికిడి లోపం ఉన్న దళిత వ్యక్తిగా



చూపించక చూపించినట్టే అని విమర్శించినప్పటికీ మాల పిల్ల చిత్రం అప్పుడే ఆకట్టుకున్నది.

ఇక, దర్శకుడు తేజ 2003లో తీసిన జయం చిత్రంలో కథనాయకుల సంబం ధానికి కులం అడ్డుగా ఉన్నప్పటికీ, అది ధనిక అమ్మాయి మరియు పేద అబ్బాయి అనే వర్గ సమస్యగా చూపించారు. కానీ, ఇందులో సదా అగ్రవర్ణ నేపథ్యం నుంచి వచ్చిన మహిళగా కనిపిస్తే, నితిన్ నిరుపేద కుర్రాడిగా చూపించారు. ఇలా ఇటీవల వచ్చిన కేరాఫ్ కంచరపాలెం (2018), దొరసాని (2019), కలర్ ఫోటో (2020), ఉప్పెన (2021) మరియు లవ్ స్టోరీ (2021) వంటి వాటిలో కొన్ని సమస్యాత్మక రాజకీయాలు ఉన్నప్పటికీ సినిమాలు మాత్రం కులం గురించి మాట్లాడాయి. ఉప్పెనలో రాయణం (విజయ్ సేతుపతి పోషించిన పాత్ర) తన కూతురితో లైంగిక సంబంధం పెట్టుకున్నందుకు వైష్ణవ్ తేజ్ పోషించిన పురుషుడి జననాంగాలను తొలిగించాడు. కానీ, హీరో అతన్ని క్షమించాడు. దొరసానిలో అగ్రవర్ణానికి చెందిన



నటించాడు. ఇక, 2020లో వచ్చిన కలర్ ఫోటోలో కూడా ఒక దళిత హీరో కూడా తన స్కిన్ టోన్ కోసం ఎగతాళి చేయబడినట్లు చూపించారు. ఇలా దొరసాని, ఎవరికి చెప్పొద్దు, అర్జున్ రెడ్డి, రుద్రవీణ, సప్తపది, సీతకోక చిలుక, ఉప్పెన, కంచె వంటి కులాంతర సంబంధాలను చిత్రీకరించిన సినిమాలో ఇవన్నీ.

## సినిమాను నిషేధించాలని...!

1938లో లవ్ స్టోరీగా విడుదలైన మాల పిల్ల సినిమాను నిషేధించేందుకు కొంతమంది పెద్ద వివాదమే చేశారు. కాకినాడ, విజయవాడలోని సంప్రదాయవాద బ్రాహ్మణులు దీనిని నిషేధించాలని పెద్ద వివాదాన్ని సృష్టించారు. కాంగ్రెస్ అనుకూల రాజకీయ ప్రచారం, గాంధీయిజం మరియు కుల వ్యతిరేక చిహ్నమైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను





కథానాయికను దేవదూతగా చూపించి, ఆమె తనపై పడిపోతున్నందుకు హీరో కృతజ్ఞతను చూపించారు.

## కారంచేడు ఘటన గుర్తుందా

దళితుల ఊచకోతకు నిదర్శనం కారంచేడు ఘటన. కారంచేడు సంఘటన తరువాత నటుడు వెంకటేష్ తీసిన సినిమా జయం మనదేరా (2000) విడుదలైంది. ఈ చిత్రంలో దళితులపై కుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా స్పష్టంగా తీశారు.

## కులాధిపత్య పేర్లు కూడా

ఇండస్ట్రీలో విచిత్రమేమిటంటే కులం గురించి మాట్లాడేందుకు ఇష్టపడని ఇండస్ట్రీ.. కుల ఆధిపత్యాన్ని చూపిస్తూనే.. కుల ఆధిపత్యం గురించి, అది కూడా టైటిల్స్ లో కులం పేర్లతో ఎన్నో సినిమాలు చేసింది. ఇలాంటి సినిమాల్లో 1982లో విడుదలైన జస్టిస్ చౌదరి. బహుశా టైటిల్లో కులం పేరు ఉన్న మొదటి సినిమా. ఈ చిత్రం కుటుంబ కథా చిత్రం అయినప్పటికీ, ఇది ఒక వ్యక్తికి సంబంధించినది కాదు, కమ్మలు దీనిని కుల చిత్రంగా భావించారు. ఇటీవల తీసిన అర్జున్ రెడ్డిలో కూడా హీరో తన కులం పేరును బయటపెట్టి వ్యంగ్యంగా కులాంతర ప్రేమపై ప్రసంగాలు చేస్తాడు.

నిజానికి, అనేక పౌరాణిక మరియు భక్తి వినోదాలలో బ్రాహ్మణ కులాల ప్రస్తావనలను చూపించారు. అక్కినేని నాగేశ్వర్రావు, నాగార్జునల భక్తిరస చిత్రాలు, మరియు కే విశ్వనాథ్ సినిమాలు కూడా బ్రాహ్మణ సమాజం మరియు వారి సంస్కృతి నేపథ్యంలోనే చూపించబడ్డాయి. అయితే, కొన్ని సినిమాలు కుల వ్యవస్థ మరియు నిర్దిష్ట కులాల ఆధిపత్యాన్ని ప్రశ్నించాయి . 'సీతకోక చిలుక', 'సప్తపది', 'దేవాలయం' వంటి సినిమాలే ఉదాహరణ. 'గుండమ్మ కథ'లో సూర్యకాంతం 'మేము కావులం' అన్నప్పుడు 'మేము పెద కావులం' అని ఎన్టీఆర్ బదులిస్తే 'మిస్సమ్మ'లోనూ అదే కుల ప్రస్తావన కనిపించింది. 'జస్టిస్ చౌదరి', 'రాయలసీమ రామన్న చౌదరి', 'నరసింహా నాయుడు' తదితర సినిమాల్లో కమ్మ కులానికి సంబంధించిన ప్రస్తావనలు సినిమా టైటిల్స్ ద్వారా గానీ, సినిమాల్లోని కీలక పాత్రధారుల ఇంటిపేర్ల ద్వారా గానీ ఉన్నాయి. 'ఇంద్ర', 'సమరసింహారెడ్డి', 'ఆది' వంటి చిత్రాలలో రెడ్డి సామాజికవర్గానికి సంబంధించిన ప్రస్తావనలు తీసుకువచ్చారు. శ్రీ కృష్ణ భగవానుడి జీవితానికి సంబంధించిన చాలా సినిమాల్లో 'యాదవ' కులాల ప్రస్తావనలు ఉన్నాయి. 'స్వయంకృషి'లో చిరంజీవిని మాదిగ సామాజికవర్గానికి చెందిన చెప్పులు కుట్టేవాడిగా చూపించారు.

## స్వేచ్ఛ హద్దు దాటకూడదు మిత్రమా

కానీ, చివరకు చెప్పేదేమిటంటే.. సినిమాల్లో వివిధ కులాల నేపథ్యాలను, ఆధిపత్యాలను, కించపర్చడం, చంపడం వంటి వివాదాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. వాటిని చూపించారు కూడా. ఇలా కులాల చిచ్చు, కుల, మతాల లొల్లిని చూపించేందుకు చిత్ర దర్శకులు, నిర్మాతలకు వారి స్వంత స్వేచ్ఛ ఉంటుంది. అయితే, ఈ స్వేచ్ఛతో ఎవరూ బాధపడకుండా చూసుకోవాలి. కానీ, ఇప్పుడు ఏదో ఒక కులం మాత్రం బాధపడుతుందని గుర్తించాలి.



# ప్రీమికర్లకే కోటి... ఊరు పేరుతో కలెక్షన్లు

టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ నటిస్తున్న సూపర్ నేచురల్ ఫాంటసీ అడ్వెంచర్ మూవీ 'ఊరు పేరు భైరవకోన'. ఈ చిత్రానికి విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు. 'టైగర్' వంటి సూపర్ హిట్ సినిమా తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో రాబోతున్న ఈ మూవీపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. దీనికి తగ్గట్టుగానే ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకొని, ప్రేక్షకులలో బజ్ ను క్రియేట్ చేసింది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 16న వరల్డ్ వైడ్ గా రిలీజ్ చేయనున్నారు. ఈ సినిమాపై ఉన్న నమ్మకంతో మేకర్స్ ముందుగానే ప్రీమియర్ షోలు వేయగా.. వీటికి అనూహ్య స్పందన లభించింది.


వాలెంటైన్స్ డే స్పెషల్ గా నిన్న ఫిబ్రవరి 14న తెలుగు రాష్ట్రాల్లోని పలు థియేటర్లలో 'ఊరు పేరు భైరవకోన' సినిమా ప్రీమియర్ షోలు ప్రదర్శించారు. అయితే ఈ షోల నుంచి సినిమాకు యూనానిమస్ పాజిటివ్ టాక్ వచ్చింది.

దర్శకుడు వీఐ ఆనంద్ ఒక సరికొత్త ఫాంటసీ వరల్డ్ లోకి తీసుకెళ్లినట్లుగా తెలుస్తోంది. ప్రేక్షకులకు ఎడ్జ్ ఆఫ్ ది సీట్ అనుభవాన్ని అందించడానికి సినిమాను చాలా గ్రిప్పింగ్గా ఎంగేజింగ్ గా నడిపించారు. ఫస్టాఫ్ లో ఎన్నో ప్రశ్నలు మెదిలేలా చేస్తూ, సెకండాఫ్ లో ఒక్కో చిక్కు ముడిని విప్పుతూ కథను నడిపించిన విధానం బాగుందని సినిమా చూసిన వారు చెబుతున్నారు. సినిమాలో వచ్చే ఊహించని ట్విస్టులు కూడా జనాలను ఆకట్టుకుంటున్నాయి.

'ఊరు పేరు భైరవకోన' సినిమా కోసం రెండేళ్లపాటు కష్టపడిన హీరో సందీప్ కిషన్, తన అద్భుతమైన నటనకు ప్రశంసలు అందుకుంటున్నాడు. ఇందులో అతను కొన్ని రిస్కీ స్టంట్స్ కూడా చేసినట్లుగా తెలుస్తోంది. ఈ సినిమాలో వర్ష బొల్లమ్మ, కావ్యా థాపర్ హీరోయిన్లుగా నటించారు. వీరిద్దరూ తమ నటనతోనూ గ్లామర్ తోనూ ఆకట్టుకున్నారు. వెన్నెల కిషోర్, వైవా హర్ష కామెడీ కూడా ఆడియన్స్ ను కడుపుబ్బా నవ్విస్తోంది. మొత్తం మీద ఎన్నో ఏళ్లుగా సరైన సక్సెస్ కోసం ఎదురు చూస్తున్న సందీప్ కి, ఈసారి బ్లాక్ బస్టర్ దక్కినట్లే అని టాక్ ని బట్టి అర్థమవుతోంది.

ఇక బ్లాక్ బస్టర్ ప్రీమియర్స్ నుంచి 'ఊరు పేరు భైరవకోన' మూవీ రూ. 1.1 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. రేపు గ్రాండ్ గా రిలీజ్ కాబోతున్న సినిమాకి ఇది అద్భుతమైన ప్రారంభం అని చెప్పాలి. నిజానికి రెండు రోజుల ముందు పెయిడ్ ప్రీమియర్ షోలు వేయడం అనేది చాలా రిస్క్ తో కూడుకున్నది. ఏమాత్రం టాక్ తేడా కొట్టినా సినిమాకు ఓపెనింగ్స్ లేకుండా పోతాయి. అయితే మేకర్స్ మాత్రం కంటెంట్ పై ఉన్న ఈ చిత్రానికి ప్రీమియర్స్ వేశారు. వారి నమ్మకాన్ని నిజం చేస్తూ బ్లాక్ బస్టర్ టాక్ వచ్చింది.

'ఊరి పేరు భైరవకోన' చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్ అనిల్ సుంకర సమర్పణలో హాస్య మూవీస్ బ్యానర్ పై రాజేష్ దండా నిర్మించారు. శేఖర్ చంద్ర సంగీతం సమకూర్చగా.. రాజ్ తోటసినిమాటోగ్రఫీ నిర్వహించారు.





# డార్క్ షేడ్

బాలీవుడ్ స్టార్ నటుడు జాకీ ష్రాఫ్ కూతురు, యంగ్ స్టార్ హీరో టైగర్ ష్రాఫ్ సోదరి అయిన కృష్ణ జాకీ ష్రాఫ్ ఇండస్ట్రీలో లేకున్నా కూడా సోషల్ మీడియా ద్వారా హీరోయిన్ కంటే కూడా అధికంగా సందడి చేస్తూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఇంత అందంగా ఉన్న కృష్ణ ష్రాఫ్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తే యంగ్ హీరోలు ఆమెతో వర్క్ చేసేందుకు ఎగబడుతారేమో అంటూ ఈ ఫోటో లు చూసిన చాలా మంది నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అం దంగా ఉన్న ఈ లేడీ ష్రాఫ్ త్వరలో అయినా ఎంట్రీ ఇస్తుందేమో చూడాలి. బ్లాక్ డ్రెస్ లో కాస్త డార్క్ షేడ్ ఉన్న రూమ్ లో తీసుకున్న ఈ ఫోటోలు కృష్ణ ష్రాఫ్ అందాన్ని మరింతగా పెంచి చూపిస్తున్నాయా అన్నట్లుగా నెటిజన్స్ అందం పై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. సోషల్ మీడియాలో గతంలో కూడా కృష్ణ ష్రాఫ్ ఫోటోలు వైరల్ అయిన విషయం తెల్సిందే. ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఈ స్టార్ కిడ్ తన అందాల ఫోటోలను షేర్ చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి బ్యాక్ గ్రౌండ్ ఉంది.. కనుక భవిష్యత్తులో అయినా ఈ అమ్మడు హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# వెనుక ఆయన ఉన్నాడనే ధీమా

రామ్ చరణ్-బుచ్చిబాబు కాంబినేషన్ లో సినిమా అనగానే కొంత ఆశ్చర్యం వ్యక్తమైన సంగతి తెలిసిందే. బుచ్చిబాబు దర్శకుడిగా కేవలం చేసింది ఒక్క సినిమానే. 'ఉప్పెన' తో మంచి విజయం అందుకున్నా! దర్శకుడిగా అతని అనుభవం ఎంత? అన్న క్వశ్చన్ రెయిజ్ అయింది. కానీ అన్నం ఉండికిందా? లేదా? అని తెలియడానికి ఒక మెతుకు పట్టుకుని చూస్తే చాలు కదా? అలా 'ఉప్పెన' విజయం ఓ మెతుకులా చరణ్ కి కనిపించింది. ఆ నమ్మకంతోనే బుచ్చిబు స్టోరీ నచ్చడంతో అవకాశం కల్పించారు. అంతకు ముందు యంగ్ టైగర్ ఎన్టీఆర్ కోసం బుచ్చిబాబు ఓ కథ పట్టుకుని ఎన్నాళ్లు తిరిగాడో తెలిసిందే. కాంబినేషన్ సెట్ అవ్వకపోవడానికి కారణం ఏంటి? అన్నది ఇప్పటికీ మిస్టరీనే. స్టోరీ సెట్ కాక కుదర లేదు. లేక బుచ్చిబాబు టైగర్ ని హ్యాండిల్ చేయలేడని ఛాన్స్ ఇవ్వలేదా? అన్నది ఓసస్పెన్స్. కానీ చరణ్ తో ఛాన్స్ అందుకుని అన్ని రకాల విమర్శలకు బుచ్చిబాబు చెక్ పెట్టేసాడు. ఇక్కడే చరణ్ కి మరో మొండి ధైర్యం కూడా ఉందని తెలుస్తోంది. సాలీడ్ కలెక్షన్స్ బుచ్చిబాబు వెనుక సుకుమార్ కూడా ఉండటంతోనే చరణ్ ఈ ప్రాజెక్ట్ కి కమిట్ అయ్యారు? అన్నది ఇండ స్ట్రీ నుంచి అంతే బలంగా వినిపిస్తున్న ప్రచారం కూడా ఉంది. బుచ్చిబాబు ఎలాంటి తప్పులు చేసినా వెనుకుండి కరెక్ట్ చేయడానికి సుకుమార్ ముందున్నాడు కాబట్టి చరణ్ బుచ్చిబాబుకి రెండవ సినిమా అయినా అవకాశం కల్పించినట్లు కొంతమంది భావన. 'ఉప్పెన' విషయంలో సుకుమార్ ఇలాగే సహాయం అందించారు. చిరంజీవి-సుకుమార్ బుచ్చిబాబుకి కావాల్సినంత సహకారం..బూస్టింగ్ ఇవ్వడంతోనే 'ఉప్పెన' సక్సెస్ చేయగలిగాడు. ఇప్పుడు చరణ్ అవకాశం కల్పించి బుచ్చిబాబుని పాన్ ఇండియాలో ఫేమస్ చేయడానికి నడుం బిగించారు. మరో సెన్సేషనల్ రికార్డ్ సుకుమార్ దర్శకత్వం వహిస్తోన్న 'పుష్ప-2' ఆగస్టులో రిలీజ్ అయితే సుక్కు ఖాళీనే. సరిగ్గా అదే సమయా నికి ఆర్ సీ 16 పట్టాలెక్కుతుంది. సుకుమార్ కూడా ఏడాది పాటు గ్యాప్ తీసుకునే అవకాశం ఉంది. ఈ గ్యాప్ లో ఆర్ సీ 16కి కావాల్సిన అన్ని రకాల సహకారం శిష్యుడుకి అన్ని రకాలుగా ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు. గతంలో చరణ్-సుకుమార్ కాంబినేషష్ లో రిలీజ్ అయిన 'రంగస్థలం' ఎలాంటి విజయం సాధించిందో తెలిసిందే.




సూర్య చిత్ర

www.suryaa.com

శుక్రవారం 16 ఫిబ్రవరి 2024

# ఈ వారం ఓటీటీ, థియేటర్ రిలీజ్‌లు







## అమెజాన్ ప్రైమ్ పై కేసు నమోదు...?

గడచిన అయిదు సంవత్సరాల్లో ప్రపంచ వ్యాప్తంగా ఓటీటీ మార్కెట్ విపరీతంగా పెరిగిన విషయం తెల్సిందే. నెట్ ఫ్లిక్స్ తర్వాత అత్యధిక ఖాతాదారులను కలిగి ఉన్న అమెజాన్ ప్రైమ్ వీడియో పై అమెరికాకు చెందిన ఒక వ్యక్తి కాలిఫోర్నియాలో కేసు పెట్టాడు. అమెజాన్ వారు తనను చీట్ చేశారంటూ ఆయన కేసు పెట్టాడు.

పూర్తి వివరాల్లోకి వెళ్తే... ఓటీటీ వినియోగదారుల సంఖ్య విపరీతంగా పెరుగుతున్న ఈ సమయంలో అమెజాన్ ప్రైమ్ తమ ఆదాయ మార్గాలను పెంచుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే సబ్స్క్రిప్షన్ మొత్తాన్ని భారీగా పెంచింది. ఇప్పుడు కొత్తగా మరో వ్యూహం ను అమెజాన్ తీసుకు వచ్చింది.

అమెరికాతో పాటు మరో రెండు మూడు దేశాల్లో అమెజాన్ యాడ్స్ ను మొదలు పెట్టింది. ఇప్పటికే ఖాతాదారులు అయిన వారు కూడా యాడ్స్ లేకుండా తమ కంటెంట్ ను చూడాలి అంటే మరింత మొత్తం చెల్లించాల్సి ఉంటుంది. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో మాదిరిగా పలు రకాల ప్లాన్స్ ను అమెజాన్ తీసుకు వచ్చింది.

గతంలో తాను యాడ్స్ లేకుండా కంటెంట్ చూసేందుకు గాను సబ్స్క్రిప్షన్ ను తీసుకున్నాను. ఇప్పుడు యాడ్స్ ఇస్తూ ఆ యాడ్స్ ను తొలగించాలి అంటే మరింత మొత్తం చెల్లించాల్సిందిగా అమెజాన్ డిమాండ్ చేయడంపై సదరు ఓటీటీ వినియోగదారుడు కోర్టును ఆశ్రయించాడు.

తాను తీసుకున్న సబ్స్క్రిప్షన్ పూర్తి అయ్యే వరకు కూడా యాడ్ ఫ్రీ కంటెంట్ ఇవ్వాలని, ఆ తర్వాత వారి కొత్త స్కీమ్ ను అమలు చేయాలంటూ కోర్టు ముందు తన పిటిషన్ ను ఉంచాడు. ఇప్పటి వరకు అమెజాన్ వారు ఈ విషయమై స్పందించలేదు. కోర్టు కేసు నేపథ్యంలో అమెజాన్ తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటుందా చూడాలి.

## ఆహాలో ఫిబ్రవరి 16న రాబోతోన్న భామా కలాపం

ఆహా స్టూడియోస్తో కలిసి బాపినీడు, సుధీర్ ఈదర అసోసియేషన్ డ్రీమ్ ఫార్మర్స్ భామా కలాపం 2 నిర్మించారు. ప్రియమణి ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంలో సీరత్ కపూర్, శరణ్య, రఘు ముఖర్జీ, బ్రహ్మాజీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి అభిమన్యు తడిమేటి దర్శకత్వం వహించారు. ఈ చిత్రం భామా కలాపం 2 ఫిబ్రవరి 16న ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ మీడియాతో ముచ్చటించారు. ఈ ఈవెంట్లో

ప్రియమణి మాట్లాడుతూ.. భామా కలాపం 2లో అన్నీ డబుల్ ఉంటాయి. ఎక్కువ థ్రిల్స్, ట్విస్టులుంటాయి. అంతే కాకుండా ఈ సారి కాస్త డేంజరస్గా కూడా ఉంటుంది. అదేంటో తెలుసుకోవాలంటే సినిమాను చూడాలి. మా దర్శకుడు అభిమన్యుతో రెండో సినిమా చేస్తున్నాను. ఆయన తక్కువగా మాట్లాడతారు.. కానీ పని అద్భుతంగా చేస్తారు. మాటలు కాదు చేతలు మాట్లాడాలనే దానికి ఆయన ఉదాహరణ. శిల్ప, అనుపమ పాత్రలు ఇలానే కంటిన్యూ అవ్వాలి. రెండో పార్టులో కొన్ని పాత్రలను యాడ్ చేశాం. సీరత్ కపూర్ పాత్ర బాగుంటుంది. ప్రతీ పాత్రకు చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. దీపక్ మా అందరినీ బాగా చూపించారు. హౌస్ వైఫ్ అంటే అన్ని బాధ్యతలను నిర్వర్తిస్తుంది. మహిళ తలుచుకుంటే ఏమైనా సాధించగలదు. ఫిబ్రవరి 16న ఆహాలో స్ట్రీమింగ్ కానుంది. ప్రేక్షకులు మా చిత్రాన్ని చూసి ఆదరించాలి అని అన్నారు.

దర్శకుడు అభిమన్యు మాట్లాడుతూ.. మా భామా కలాపం 2 టీజర్, ట్రైలర్కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సినిమాను కూడా అలానే ఆదరిస్తారని కోరుకుంటున్నాను. నేను కాలేజీలో చదువుకుంటున్న టైం నుంచీ ప్రియమణి గారికి అభిమానిని. ఆమెతో వరుసగా రెండు సినిమాలు చేయడం ఆనందంగా ఉంది. మా డీఓపీ దీపక్, ఆర్ట్ డైరెక్టర్ కిరణ్, ఎడిటర్ విప్లవ్ ఇలా ప్రతీ ఒక్కరూ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. ఈ చిత్రంలో చాలా ట్విస్టులుంటాయి. మొదటి పార్ట్ చూసి రెండో పార్ట్ చూస్తే బాగుంటుంది. ఇంకా ఎక్కువగా కనెక్ట్ అవుతారు. సీరత్ పోషించిన పాత్రతోనే ఎక్కువగా ట్విస్టులు వస్తాయి. అని అన్నారు.

సీరత్ కపూర్ మాట్లాడుతూ.. మొదటి సీజన్ చాలా పెద్ద హిట్ అయింది. ప్రియమణి, శరణ్య గారితో నటించడం ఆనందంగా ఉంది. జుబేదా పాత్రను నాకు ఇచ్చిన మా దర్శకుడు అభిమన్యుకు థాంక్స్. మా సినిమాను ప్రేక్షకులు ఆదరించాలని కోరారు.

నటి శరణ్య మాట్లాడుతూ.. శిల్ప, అనుపమ పాత్రలను విడదీయకుండా మా పాత్రలను కంటిన్యూ చేస్తున్న అభిమన్యుకు థాంక్స్. ఈ ప్రాజెక్ట్ కోసం టీం అంతా కలిసి చాలా కష్టపడ్డాం. ఫిబ్రవరి 16న మా చిత్రం రాబోతోంది. ఆహాలో అందరూ మా చిత్రాన్ని చూసి ఆదరించండి అని అన్నారు.



ఆహా బిజినెస్ హెడ్ వాసు మాట్లాడుతూ.. భామా కలాపం 2 సినిమాకు మా మార్కెటింగ్ టీం ఫస్ట్ ఆడియెన్స్. థ్రిల్లింగ్ తాలింపులా ఉందని అన్నారు. మా టీజర్, ట్రైలర్లకు వచ్చిన రెస్పాన్స్ చూసి మాకు మరింతగా నమ్మకం ఏర్పడింది. ఫిబ్రవరి 16న మా సినిమాను చూసి అందరూ మెచ్చుకుంటారని ఆశిస్తున్నాను. మా దర్శక నిర్మాతలు, సినిమా టీం ఇలా అందరూ చాలా కష్టపడ్డారు. ప్రియమణి, సీరత్, శరణ్య ఇలా అందరూ అద్భుతంగా నటించారు. ఆహాలో మా చిత్రాన్ని ఫిబ్రవరి 16న చూడండి అని అన్నారు.

# రాజమకుటం




శ్రీరంజని (సీనియర్)గా ప్రసిద్ధి చెందిన మంగళగిరి శ్రీరంజని తెలుగు నటీమణులలో మొదటి నాయక. ఈమె జననం 1906. ఈవిడ మరో ప్రముఖ నటి శ్రీరంజని (జూనియర్)కు అక్క మరియు దర్శకుడు ఎం.మల్లి కార్జునరావుకు తల్లి. 1906లో గుంటూరు జిల్లాలోని చిలకలూరిపేట మండలం లోని మురికిపూడి గ్రామంలో జన్మించిన ఈమె 1920, 1930లలో గ్రామో ఫోన్ కంపెనీ ఆఫ్ ఇండియా వారు విడుదలచేసిన నాటకాలను రికార్డులలో గాయనిగా తన ప్రైవేటు గీతాల ద్వారా ప్రసిద్ధి పొందారు.



శ్రీరంజని చిత్రాలలో నటించకముందు పౌరాణిక నాటకాలలో అభిమన్యుడు, సత్యవంతుడు, కృష్ణుడు వంటి పురుష పాత్రలు వేసేవారు. ఆవిడ కృష్ణ విలాస నాటక సమాజం లో సభ్యురాలుగా ఉండేవారు.

శ్రీరంజని బెజవాడ హనుమాన్ దాసు గారి దగ్గర సంగీతం నేర్చుకుంది. మహాకవి కాళిదాసు (1960), ప్రమీలార్జునీయం (1965) వంటి చిత్రాల నిర్మాత కె.నాగమణి గారు కూడా హనుమాన్దాసు గారి దగ్గరే హార్మోనియం నేర్చుకున్నారు. శ్రీరంజని నాటకాలలో నటిస్తున్నప్పుడు నాగుమణి గారు హార్మోనియం వాయించే వారు. పరిచమయిన కొన్నాళ్ళకి వారిద్దరు భార్యాభర్తలయ్యారు. వారికి ఇద్దరు పిల్లలు కలిగారు. శ్రీరంజని తను చనిపోయేముందు పిల్లల సంరక్షణార్థం తన భర్తను తన చెల్లెలు మహాలక్ష్మిని పెళ్ళి చేసుకోమని చెప్పారు. తర్వాత ఆమె పేరును కూడా శ్రీరంజనిగా మార్చారు. ఆవిడ శ్రీరంజని జూనియర్ గా ప్రసిద్ధి పొందారు, అందువలనే శ్రీరంజనికి సీనియర్ శ్రీరంజని అని పేరు వచ్చింది.



రంగస్థల జీవితం శ్రీరంజని మేనత్తలు నాట్యము చేసేవారు, పాడేవారు. శ్రీరంజనికి ఉత్సాహం కలిగి వారిదగ్గరే ప్రాథమిక పాఠాలు నేర్చుకుంది. రాధాకృష్ణ, శశిరేఖాపరిణయం, సావిత్రి, కనకతార, ఉషాపరిణయం మొదలైన నాటకాలు శ్రీరంజనికి పేరు తెచ్చాయి. అవసరాన్ని బట్టి ఆవిడ నాటకాలలో మగవేషాన్నీ వేసేది. శశిరేఖాపరిణయంలో శశిరేఖ వేసేది, అభిమన్యుడు వేసేది, రాధాకృష్ణలో రాధ, కృష్ణ రెండూ పాత్రలు వేసేది. ఆమెది మంచి గాత్రమని హెచ్.ఎమ్.వి. గ్రామఫోను సంస్థ ఆమెతో ఒప్పందం కుదుర్చుకుని ఎన్నో గ్రామఫోను రికార్డులలో పాడించింది.

శ్రీరంజనికి ప్రయత్నం లేకుండానే సినిమాలో నటించడానికి అవకాశం వచ్చింది. హెచ్.ఎమ్.వి వారు రిహార్స ల్సుకని శ్రీరంజనిని బెజవాడ తీసుకు వెళ్ళారు. ఆ సమయంలో సి.పుల్లయ్య గారు లవకుశ చిత్రం ఆరంభించడానికి నటులకోసం వెతుకుతున్నారు. ఆ చిత్రంలో శ్రీరామునికి పాత్రకి పారుపల్లి సుబ్బారావునీ, వాల్మీకి పాత్రకి పారుపల్లి సత్యనారాయణనీ నిర్ణయించగా వారి ద్వారా శ్రీరంజని గురించి తెలుసుకున్నారు. అలా శ్రీరంజనికి సీతపాత్ర ఖరారు అయ్యింది. శ్రీరంజని, నాగుమణి ముందు గ్రామఫోను రికార్డింగు నిమిత్తం బెంగళూరు వెళ్ళి అక్కడి నుండి లవకుశ షూటింగ్ కోసం కలకత్తా వెళ్ళారు. లవకుశతో శ్రీరంజనికి శోకపాత్రలే ఎక్కువ వచ్చాయి. మాయాబజార్ (1936)లో సుభద్ర, సతీ తులసి (1937)లో పార్వతి, సారంగధర (1937)లో రత్నాంగి, చిత్రనళీయం (1938)లో దమయంతి, శ్రీకృష్ణలీలలు (1935)లో దేవకి, నరనారాయణ (1937)లో గయుని భార్య, మార్కండేయ (1938)లో మరుద్వతి, వరవిక్రయం (1939)లో భ్రమరాంబ ఆమెకు లభించిన ముఖ్య పాత్రలు. ఈ తొమ్మిది చిత్రాలే శ్రీరంజని నటించిన చిత్రాలు. వీటిలో వరవిక్రయం ఒక్కటే సాంఘికం మిగాతావన్నీ పౌరాణిక చిత్రాలే. ఈ తొమ్మిది చిత్రాల తోనే ఆవిడ మేటితారగా ఎదిగారు. ఆవిడ సినిమాలలోకి వచ్చిన తర్వాత కూడా నాటకాలలో నటించడం మానలేదు. పాట, పద్యం మాత్రమేకాకుండా హావభావాలు ప్రకటించడంలోనూ శ్రీరంజనికి మంచి పేరుండేది. ఆమెది చక్కటి ఉచ్చారణ అని, చక్కని భాష అనీ ప్రేక్షకులు చెప్పుకునేవారు. శ్రీరంజని చివరి చిత్రం వరవిక్రయము (1939)

నాటకాలలో నటించినవారికంటే చలనచిత్రాలలో నటించిన వారికే ఆకర్షణ ఎక్కువ. రంగస్థలం నుండి చలనచిత్రరంగంలోకి ప్రవేశించిన సి.ఎస్.ఆర్, గగ్గయ్య, కన్నాంబ వంటి వారితోటే ప్రేక్షకాదరణ మొదలైంది. ఐతే ఆరాధన, అభిమానం మాత్రం శ్రీరంజనితోనే మొదలయ్యాయి. తెలుగులో మొదటి బాక్సఆఫీసు చిత్రంగా చెప్పుకోవలసిన లవకుశ (1934) లో శ్రీరంజని సీత పాత్ర ధరించింది. సినిమాతో పాటు శ్రీరంజనికీ ప్రేక్షకాదరణ లభించింది. ఆ చిత్రంలో సీతాదేవి కష్టాలను చూసి ప్రేక్షకులు కన్నీళ్ళ పర్యంతమయ్యేవారు, సాక్షాత్తు సీతమ్మే తెరమీదకి దిగివచ్చినట్టు నమ్మేవారు. శ్రీరంజనికి ఇదే తొలి చిత్రం అంతకుముందు రంగస్థలనటి. ఈవిధంగా తొలి చిత్రంతోనే గ్లామరు, ఆరాధన సంపాదించుకున్న మొదటి నటి శ్రీరంజని.

లవకుశ విజయవంతంగా ప్రదర్శితమవుతున్న రొజుల్లో ఆమేకు అనేక చోట్ల సన్మానాలు జరిగాయి. ప్రజలు శ్రీరంజనికి పసుపుకుంకుమలు ఇచ్చి నమస్కారాలు పెట్టేవారు, కొందరు పాదనమస్కారాలు చేసి చీరిచ్చేవారు. సొంతవూరులో ఇంట్లో ఉన్నప్పుడు కూడా ఆమెను అభిమానులు వెళ్ళి గుడి దేవతను ఆరాధించినట్టు, పళ్ళు, పువ్వులు, పాలు ఇచ్చి దండాలు పెట్టేవారు. మద్రాసులోని క్రౌన్టాకీసులో లవకుశ శతదినోత్సవం జరిగింది, ఆ ఉత్సవంలో కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, మద్రాసు గవర్నరు, జైపూరు మహారాజావారు పాల్గొని చిత్రాన్ని, దర్శకుడు సి.పుల్లయ్యని, నటవర్గాన్ని ప్రసంసించారు. ఆ సంధర్భంలో శ్రీరంజనికి స్వర్ణపతకం బహుకరించారు.

1939 సంవత్సరంలో క్యాన్సర్ వ్యాధి బారిన పడిన శ్రీరంజని అదే సంవత్సరం తన స్వగ్రామంలో పరమపదించారు. అప్పుడు ఆమె వయసు కెవలం 33. ఆమె మరణవార్తకి పత్రికలు ప్రాముఖ్యం ఇచ్చి చిన్న వయస్సులోనే పెద్ద తార రాలిపోయిందంటూ రాశాయి. సీతాదేవిగా శ్రీరంజనిని చూసి కన్నీళ్ళు పెట్టుకున్న ప్రేక్షకులు ఆమె మరణవార్త విని మరింత శోకించారు.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 16 ఫిబ్రవరి 2024

ఈ వారం సూర్యచిత్ర కథానాయిక

# హీరోలకి ధీటుగా హీరోయిన్లు తగ్గేదేలే!







హీరోయిన్లు అంటే కేవలం నాలుగు పాటలు..రొమాంటిక్ సన్నివేశాలకే పరిమితం కాలేదు. వాళ్ల పాత్రల్ని సైతం మేకర్స్ హీరోలకు ధీటుగా సిద్ధం చేస్తున్నారు. కథలో నాయికలకు ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తు న్నారు. దీంతో హీరోయిన్లు కూడా హీరోలకు పోటాపోటిగా సన్నధం అవుతున్నారు. ఎలాంటి సన్నివేశాలకైనా మేము సైతం అంటూ రంగంలోకి దిగుతున్నారు. సాహసోపేతమైన సన్నివేశాల విషయంలో హీరోయిన్లు మరింత ఉత్సాహం చూపిస్తున్నారు.

ప్రారంభానికి ముందే అందుకు అవసరమైన ప్రత్యేక శిక్షణ సైతం తీసుకోవడానికి రెడీగా ఉంటున్నారు. తాజాగా సంయుక్తా మీనన్..సాయి పల్లవి.. కృాఎతి శెట్టి లాంటి భామల పేర్లు కూడా ఈ రేసులో కనిపిస్తు న్నాయి. ప్రస్తుతం సంయుక్తా మీనన్ నిఖిల్ హీరోగా నటిస్తోన్న 'స్వయంభూ' తెరకెక్కుతోన్న సంగితెలిసిందే. ఇదొక పీరియాడిక్ చిత్రం. దీంతో ఈ సినిమా కోసం ప్రత్యేకంగా కత్తియుద్దాలు..గుర్రవు స్వారీలపై ప్రత్యేక శిక్షణ తీసుకున్న సంగతి తెలిసిందే.

ఇందులో హీరోయిన్ గా నటిస్తోన్న సంయుక్తా మీనన్ కూడా నిఖిల్ కి ధీటుగానే సన్నధం అవుతుంది. అమ్మడు అవసరం మేర గుర్రువు స్వారీ నేర్చుకుంటున్నట్లు తాజాగా రివీల్ చేసింది. యుద్ధ సన్నివేశాలు కూడా ఉండటంతో ఆ రకంగానూ శిక్షణ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. కొత్త విషయాలు నేర్చుకునేందకు తానెప్పుడు సిద్దంగానే ఉంటుందని రివీల్ చేసింది. గుర్రవు స్వారీ నేర్చుకుంటోన్న ఫోటోల్ని షేర్ చేసింది.

ఇక సాయి పల్లవి నాగచైతన్య హీరోగా నటిస్తోన్న 'తండేల్' లో హీరోయిన్ గానటిస్తోన్న సంగతి తెలిసిందే. ఓ మత్సకారుడి జీవితం ఆధారంగా చందు మొండేటి తెరకెక్కిస్తోన్న లవ్ స్టోరీ ఇది. సినిమాలో బుజ్జి తల్లి అనే పాత్రలో సాయి పల్లవి కనిపిస్తుంది. పాత్రకనుగుణంగా ఉత్తరాంధ్ర యాస అవసరం కావడంతో పల్లవి ఆ స్లాంగ్ ని నేర్చుకునే పనిలో ఉందని తెలిసింది. ప్రత్యేకమైన ట్రైనర్ ని నియమించుకుని నేర్చుకుంటుంది. తెలుగు కాని నటి ప్రత్యేకమైన తెలియని స్లాంగ్ ని నేర్చుకోవడం అంటే అంత ఈజీకాదు.


ఎంతో కమిట్ మెంట్..డెడికేషన్ ఉంటే తప్ప సాధ్యం కాని పనది. గతంలో 'ఫిదా' కోసం ఇలాగే సాయిప ల్లవి తెలంగాణ స్లాంగ్ నేర్చుకుని తానే స్వయంగా డబ్బింగ్ చెప్పింది. అలాగే ముంబై బ్యూటీ కృాఎతి శెట్టి కూడా ఓ సినిమా కోసం బెల్లీ డాన్స్ నేర్చుకుంటుందిట. కొన్ని తమిళ సినిమాలకు సైన్ చేసిన నేపథ్యం లో ఓ స్టార్ మేకర్ డాన్సు తప్పని సరిగా భావించడంతో బెల్లీ డాన్సు క్లాస్ లకు వెళ్తోందిట. అయితే ఆ సినిమా వివరాలు మాత్రం అమ్మడు గోప్యంగా ఉంచింది. ఇంకా మరికొంత మంది భామలు పాత్రలకు గణంగా సన్నదం అవుతున్నారు. అందుకోసం ఎన్నో రకాల త్యాగాలు సైతం చేయాల్సి వస్తోంది.

# ఒంటరితనమే సురక్షితనమే... ఐశ్వర్య రజనీకాంత్



ఐశ్వర్య రజనీకాంత్ తెరకెక్కించిన 'లాల్ సలామ్' ఇటీవలే విడుదలైంది. ఈ సినిమా ఆశించిన వసూళ్లను సాధించకపోవడం నిరాశపరిచింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితం గురించి ఓపెనయ్యారు ఐశ్వర్య. తన భర్త, స్టార్ హీరో ధనుష్ నుంచి విడిపోకపోయినా కానీ, రెండేళ్లుగా అతడి నుంచి దూరంగా ఉంటున్నారు. ఒంటరిగా ఉన్న ఐశ్వర్య తాను ఇలా ఉండటాన్ని ఆస్వాధిస్తున్నానని అన్నారు. ఒంటరిగా ఉన్నప్పుడే సురక్షితంగా ఉండగలమని నమ్ముతున్నాను అని వ్యాఖ్యానించారు. ఇంతకుముందు లాల్ సలామ్ రిలీజ్ సమయంలో రజనీకాంత్ తోపాటు, ధనుష్ కూడా ఐశ్వర్యకు బెస్ట్ విషెస్ తెలిపారు. ధనుష్ - ఐశ్వర్య జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఇద్దరి బ్రేకప్.. రజనీకాంత్ కానీ ఆ కుటుంబీకులకు కానీ, అభిమానులకు కానీ ఇష్టం లేదు. అందువల్ల ఇంకా విడాకుల ప్రాసెస్ గురించిన ఎలాంటి చర్చా లేదు. ఆ ఇద్దరూ కలిసి లేరు. విడిగా ఉంటున్నారు. 2004లో పెళ్లాడిన ఈ జంట 2022లో తమ బ్రేకప్ గురించి ప్రకటించి ఆశ్చర్యపరిచారు. ప్రస్తుతం పిల్లలకు సహ తల్లిదండ్రులుగా కొనసాగుతున్నారు. 3 మూవీ ఫ్లాపవ్వడానికి కారణం? 2012లో ఐశ్వర్య దర్శకత్వం వహించిన 3 మూవీ ఫ్లాపవ్వడానికి కారణాల గురించి మాట్లాడారు. ధనుష్, శ్రుతి హాసన్ ప్రధాన పాత్రలలో నటించగా, అనిరుధ్ రవిచందర్ స్వరాలు అందించిన ఈ చిత్రంలోని 'వై దిస్ కొలవరి డి' పాట భారీ విజయాన్ని సాధించింది. ఈ పాట పెద్ద సక్సెసవ్వడం జనంలో వైరల్ అవ్వడం తన సినిమా విజయాన్ని కూడా ప్రభావితం చేసిందని ఐశ్వర్య అన్నారు. 2011లో 'వై దిస్ కొలవరి డి?' ఆన్లైన్లో లీక్ అయ్యి వెంటనే ప్రపంచవ్యాప్తంగా వైరల్గా మారింది. చమత్కారమైన లిరికల్ సాంగ్ లక్షలాదిగా వీక్షణలను పొందింది. మేం ఇంకా ప్రచారానికి సిద్ధం కాలేదు.. ఆ లీక్ ఒక పెద్ద షాక్. కొలవెరి డి మా జీవితాలను మార్చేసింది. ఈ పాట విజయం సినిమాపై ఒత్తిడి తెచ్చింది. ఆశ్చర్యం కంటే, ఇది నాకు షాక్గా మారింది. నేను వేరే కథను చెప్పడానికి ప్రయత్నించాను.. కానీ పాట మింగేసింది.. ఆ సినిమాలో విషయాన్ని కప్పివేసింది. నిజానికి ఇది సీరియస్ సినిమా.. థియేటర్లలో విడుదలయ్యాక చాలామంది సినిమా గురించి మాట్లాడలేదు. కొలవెరి డి గురించే మాట్లాడారు.. అని సుదీర్ఘ వివరణ ఇచ్చారు. అనిరుధ్ వై దిస్ కొలవరి డి? గురించి ముచ్చటిస్తే.. అనిరుధ్- ధనుష్ పాడిన ఈ పాట అప్పట్లో చార్ట్బస్టర్గా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకుంది. సాహిత్యం తంగ్లీష్లో రాసారు. తమిళం- ఆంగ్లం మిశ్రమంగా ఉంటుంది. ఈ లిరిక్ ని అనుసరించడం, అర్థం చేసుకోవడం సులభం. ధనుష్ ఈ నంబర్కు తన గాత్రాన్ని అందించాడు. ఇది మరింత విజయవంతమైంది. అనిరుధ్, ధనుష్లకు మంచి పేరు తెచ్చిపెట్టిన ఈ పాట గురించి ఐశ్వర్య మాట్లాడుతూ.. ఈ పాట సినిమాకు హెల్ప్ కాలేదు. ఇది ఎవరి వ్యక్తిగత కెరీర్కైనా సహాయపడితే నేను సంతోషిస్తాను అని అన్నారు. రజనీకాంత్, విష్ణు విశాల్, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటించిన లాల్ సలామ్ కి ఐశ్వర్య దర్శకత్వం వహించింది. స్పోర్ట్స డ్రామాలో కపిల్ దేవ్ కూడా ప్రత్యేక అతిథి పాత్రలో నటించారు. ఫిబ్రవరి 9న సినిమా విడుదలైంది. ఈ చిత్రం విమర్శకులు, ప్రేక్షకుల నుండి మిశ్రమ సమీక్షలను అందుకుంది. ఈ చిత్రానికి సంబంధించిన సౌండ్ట్రాక్ను ఏఆర్ రెహమాన్ స్వరపరిచారు. జలాలీ పాట ఆకట్టుకుంది.

# రాయలసీమ కోసం సినీ ఇండస్ట్రీ ఏం చేసింది?




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బయోపిక్ గా తెరకెక్కిన చిత్రం 'యాత్ర 2'. 2009 లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాద యాత్ర ఆధారంగా రూపొందిన యాత్ర' సినిమాకి సీక్వెల్. దీనికి మహి. వి.రాఘవ్ దర్శకత్వం వహించారు. ఇటీవలే థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీ.. పాజిటివ్ టాక్‌తో నడుస్తోంది. అయితే ఏపీ ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన కారణంగానే దర్శకుడు ఈ సినిమాని రూపొందించారని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇందుకుగాను మదనపల్లిలోని హార్సిలీ హిల్స్లో స్టూడియో నిర్మాణం కోసం మహి రాఘవ్కి రెండెకరాలు భూమి ఇచ్చిందంటూ మీడియాలో కథనాలు వచ్చాయి. దీనిపై తాజాగా దర్శకుడు స్పందించారు. రాయలసీమ ప్రాంతంలో మినీ స్టూడియో కడితే తప్పేంటని ప్రశ్నించారు మహి రాఘవ్. తానేమీ స్టూడియో నిర్మాణం కోసం యాబై, వంద ఎకరాలు అడగలేదని, కేవలం రెండు ఎకరాలు మాత్రమే అడిగానన్నారు. అయినా సినీ పరిశ్రమలో రాయలసీమ ప్రాంతానికి పెద్దగా ప్రాధాన్యం ఉండదని, అక్కడ షూటింగ్స్ చేయటానికి ఎవరూ ఆసక్తి చూపించరని అన్నారు. అందుకే తాను వుట్టి పెరిగిన ప్రాంతానికి తన వంతుగా ఏదైనా చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈ స్టూడియో కట్టాలని భావించినట్లు తెలిపారు. నిజంగానే రాయలసీమ ప్రాంతానికి ఏదో చేయాలనే ఆశ లేకపోతే, హైదరాబాద్లోనో, వైజాగ్లోనో స్టూడియో కట్టుకోవటానికి స్థలం కావాలని అడుగు తాను కానీ, వెనుకబడిన ప్రాంతంగా చూసే మదనపల్లిలో ఎందుకు స్టూడియో కట్టాలనుకుంటాను? అని ప్రశ్నించారు. ఆ 47 నిముషాలు అద్భుతం..! మహి వి.రాఘవ్ మాట్లాడుతూ.. నేను 2008లో సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టాను. రచయిత, నిర్మాత, దర్శకుడిగా ఇండస్ట్రీలో 16 ఏళ్లుగా ఉంటున్నాను. మూన్ వాటర్ పిక్చర్స్, 3 ఆటమ్ లీవ్స్ అనే రెండు నిర్మాణ సంస్థలను స్థాపించాను. నిర్మాతగా, దర్శకుడిగా అందరికీ సుపరిచితుడినే. విలేజ్లో వినాయకుడు, కుదిరితే కప్పు కాఫీ, పాఠశాల, ఆనందో బ్రహ్మ, యాత్ర, సిద్ధా లోకం ఎలా ఉంది, యాత్ర-2 సినిమాలను రూపొందించాను. అలాగే సేవ్ ది టైగర్స్, సైతాన్ అనే వెబ్ సిరీస్లను రూపొందించాను. అని అన్నారు. నేను రాయలసీమ ప్రాంతంలోని మదనపల్లిలోనే వుట్టి పెరిగాను.. అక్కడే చదివాను. సినీ పరిశ్రమలో రాయలసీమ ప్రాంతానికి పెద్దగా ప్రాధాన్యం ఉండదు. అంటే అక్కడ షూటింగ్స్ చేయటానికి ఎవరూ ఆసక్తి చూపించరు. నా ప్రాజెక్ట్లో ఆనందో బ్రహ్మ, సేవ్ ది టైగర్స్ అనే వెబ్ సిరీస్లను రాయలసీమలో తెరకెక్కించలేదు. పాఠశాల, యాత్ర 2, సిద్ధా లోక మెలా ఉంది, సైతాన్ వెబ్ సిరీస్ రాయలసీమలోనే చిత్రీకరించాను. మరీ ముఖ్యంగా ఈ రెండేళ్లలో సైతాన్, యాత్ర 2, సిద్ధాలోకం అనే మూడు ప్రాజెక్ట్ను మదనపల్లి, కడప ప్రాంతాల్లో రూపొందించాం. మూడు ప్రాజెక్ట్కి దాదావు రూ.20 నుంచి 25 కోట్ల రూపాయలను ఖర్చు చేశాను. అందుకు కారణం నేను వుట్టి పెరిగిన ప్రాంతానికి నా వంతుగా ఏదో చేయాలనే ఉద్దేశమే. అందుకోసమే నేను సంపాదించిన డబ్బుని అక్కడ ఖర్చు పెట్టాను. అక్కడ సినిమాలు చేయటం వల్ల లాడ్జీలు, హోటల్స్, భోజనాలు, జూనియర్స్ ఇలా పలు రకాలుగా స్థానికులు ఉపయోగం ఉంటుందని భావించాను. ఈ జర్నీలో నేను



వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని రాయలసీమలో మినీ స్టూడియో నిర్మించాలనుకున్నాను. అందువల్ల లోకల్ జనాలకు ఉపయోగంగా ఉంటుందని ఆలోచించాను బుద్ధి ఉన్నోడెవడైనా దీన్ని ఆలోచిం చాలి. నేనేమీ స్టూడియో నిర్మాణం కోసం యాబై, వంద ఎకరాలు అడగలేదు. నేను కేవలం రెండు ఎకరాల్లో మాత్రమే మినీ స్టూడియో నిర్మించాలనుకున్నాను. దాని వల్ల అక్కడెవరైనా షూటింగ్స్ చేసుకోవాలనుకుంటే అందరికీ ఉపయోగకరంగా ఉంటుంది. అందరికీ ప్రాథమిక సదుపాయాలు అందుబాటులో ఉంటాయి. అందులో తప్పేముంది.. చేయనివారు ఎలాగూ చేయరు. ఇన్నేళ్లు ఇండస్ట్రీ ఉంటుంది కదా, రాయలసీమకు ఎవడైనా ఏమైనా చేశారా?. ఎవరూ ఏమీ చేయలేదు. మీరు చేయరు... చేసేవాడిని చెయ్యనియ్యరు ఓ వర్గం మీడియా దీని గురించి కాస్త కూడా ఆలోచించలేదు. వాళ్లకి ప్రియమైన ప్రభుత్వం ఎవరెవరికీ భూములను ఎక్కడెక్కడిచ్చింది?. వాళ్లకు నచ్చినవాళ్లకు, ఇష్టమైన వాళ్లకు భూములను ఇచ్చుకుంది. వీటి గురించి ఎవరూ మాట్లాడరు. నేను నా ప్రాంతంలో కేవలం రెండు ఎకరాల్లో, అక్కడి ప్రజలకు ఉపయోగపడే ఉద్దేశంతో మినీ స్టూడియో కట్టాలని అనుకుంటే మాత్రం రాద్ధాంతం చేస్తున్నారు అని మహి రాఘవ్ అన్నారు.

# ఫిబ్రవరి రెండో వారం బాక్సాఫీస్ కలెక్షన్లు

ఫిబ్రవరి సెకండ్ వీక్‌లో దేశ వ్యాప్తంగా వివిధ భాషలలో సినిమాలు రిలీజ్ అయ్యాయి. హిందీలో తెరి బాతోన్ మే ఐసా ఉలా జియా రిలీజ్ అయ్యింది. షాహిద్ కవూర్, కృతి సనన్ ఈ చిత్రంలో జోడీగా నటించారు. తెలుగులో మాస్ మహారాజ్ రవితేజ ఈగల్ మూవీ ప్రేక్షకుల ముందుకి వచ్చింది. తమి ళంలో సూపర్ స్టార్ రజినీకాంత్ లాల్ సలామ్, ప్రేమలు, అన్వేషిపిన్ ఖండితుమ్ రిలీజ్ అయ్యాయి. అలాగే యాత్ర 2 తెలుగులో రిలీజ్ కాగా లవ్ తెలుగు, తమిళ్ భాషలలో ఏకకాలంలో వచ్చింది. ఈ సినిమా లలో ఈగల్ పర్వాలేదనే టాక్ తెచ్చుకుంది. టోవినో థామస్ లీడ్ రోల్ లో నటించిన అన్వేషిపిన్ ఖండితుమ్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. హిందీ మూవీ ఏవరేజ్ టాక్ సొంతం చేసుకుంది. మలయాళీ మూవీ ప్రేమలుకి పాజిటివ్ టాక్ వచ్చింది. ఆ 47 నిముషాలు అద్భుతం..! యాత్ర2, లవర్ కూడా బాగున్నాయని ఫీడ్ బ్యాక్ సొంతం చేసుకొని థియేటర్స్‌లో కొనసాగుతు న్నాయి. కలెక్షన్స్ పరంగా మాత్రం పెద్ద ఇంపాక్ట్ చూపించడం లేదు. మలయాళీ సినిమాలు రెండు కూడా లో బడ్జెట్ లో వచ్చి భారీ కలెక్షన్స్ దిశగా దూసుకుపోతున్నాయి. ప్రేమలు చిన్న సినిమాగా వచ్చి ఇప్పటి వరకు 10 కోట్ల గ్రాస్ వసూళ్లు చేసింది. అన్వేషిపిన్ ఖండితుమ్ 9 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. తెలుగు సినిమాలలో ఈగల్ 23.5 కోట్ల గ్రాస్ కలెక్ట్ చేసింది. యాత్ర 2 మూవీ 5.5 కోట్ల గ్రాస్ సొంతం చేసుకుంది. లవర్ మూవీ 4 కోట్ల గ్రాస్ తో కొనసాగుతోంది. హిందీ మూవీ ఇప్పటి వరకు 55 కోట్ల గ్రాస్ ని ప్రపంచ వ్యాప్తంగా వసూళ్లు చేసింది. సూపర్ స్టార్ రజినీకాంత్ లాల్ సలాం మూవీకి కెరియర్ లోనే తక్కువ ఓపెనింగ్స్ వచ్చాయి. ఇప్పటి వరకు ఈ సినిమా 15 కోట్ల గ్రాస్ మాత్రమే కలెక్ట్ చేసింది. ఈ సినిమాలలో హైయెస్ట్ బడ్జెట్ మూవీ లాల్ సలామ్ కావడం విశేషం. ఇక సినిమాల కలెక్షన్స్ లైన్ గా చూసుకుంటే తెరి బాతోన్ మే ఐసా ఉలా జియా - 55కోట్ల+ ఈగల్ - 23.5కోట్ల+ లాల్ సలామ్ - 15కోట్ల+ ప్రేమలు - 10కోట్ల+ అన్వేషిపిన్ ఖండి తుమ్- 9కోట్ల+ యాత్ర2 - 5.5కోట్ల+ లవర్ - 4కోట్ల+



# త్రివిక్రమ్ బోయపాటి నువ్వా-నేనా

ఎంత పెద్ద స్టార్ దర్శకుడు అయినా సరే ఈ రోజుల్లో ఒక ఫ్లాప్ పడింది అంటే రేంజ్ ఒక్కసారిగా తగ్గిపోతుంది. కొంతమంది కమర్షియల్ సీనియర్ పరిస్థితి అయితే మరింత దారుణంగా తయారయింది. ఇప్పుడు బోయపాటి త్రివిక్రమ్ కూడా అదే లిస్టులో ఉన్నారనే కామెంట్స్ వస్తున్నాయి. ఒకరు ఊర మాస్ సినిమాలతో సిద్ధహస్తులు కాగా మరొకరు స్టార్ ఇమేజ్ తో బాక్సాఫీస్ వద్ద సింపుల్ ఫ్యామిలీ కథలతో సెన్సేషన్ క్రియేట్ చేయగలరు. అయితే ఇప్పుడు ఈ ఇద్దరి మధ్యలో నువ్వానేనా అనే తరహాలో ఒక కనిపించని వేడి కొనసాగుతోంని ఇండస్ట్రీలో టాక్ నడుస్తోంది. త్రివిక్రమ్ టాలెంట్ తెలిసిన హీరోలు డిజాస్టర్స్ వచ్చిన కూడా అతనితో సినిమాలు చేయడానికి మొదటి వరకు చాలా ఆసక్తిని చూపించారు. అయితే అజ్ఞాతవాసి ఫలితం తర్వాత మాత్రం త్రివిక్రమ్ కెరీర్ అంత సాఫీగా సాగడం లేదు. సూపర్ స్టార్ స్పెషల్ డే అల వైకుంఠపురములో లాంటి సినిమాతో సాలిడ్ సక్సెస్ వచ్చినా కూడా ఆ తర్వాత ఎన్టీఆర్ ప్రాజెక్టు క్యాన్సిల్ అయింది. ఇక మహేష్ బాబు గుంటూరు కారం ప్రాజెక్టును పట్టాలు ఎక్కించడానికి కూడా చాలా సమయం తీసుకోవాల్సి వచ్చింది. ముందుగా అనుకున్న ఒక స్టోరీ షూటింగ్ మొదలుపెట్టి మరీ క్యాన్సిల్ చేయాల్సి వచ్చింది. ఇక గుంటూరు కారం ఎలాంటి రిజల్ట్ ను అందుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే ఇప్పుడు త్రివిక్రమ్ తదుపరి సినిమా సాఫీగా ఇక నిర్ణయంతో ఫినిష్ చేస్తారా లేదా అనేది మరో పెద్ద సందేహం. క్రిష్ మొదలెటాడు ఇక ఈయనకు పోటీగా ఉన్న బోయపాటి శ్రీను పరిస్థితి కూడా అలానే ఉంది. సరైనోడు, అఖండ సక్సెస్ లతో మరో రేంజ్ కు వెళ్లిన బోయపాటి స్కంద తో మాత్రం అంతగా క్రేజ్ అందికోలేదు. ఇక ఇప్పుడు ఆయన అల్లు కాంపౌండ్ లో బలంగా నిలబడినట్లుగా తెలుస్తోంది. బన్నీతో బోయపాటి ఒక సినిమా చేయాల్సి ఉంది. కానీ కథ ఇంకా ఫైనల్ కాలేదు. త్రివిక్రమ్ కథ ఒకే అయినా గుంటూరు కారం దెబ్బకు బన్నీ మళ్ళీ ఆలోచనలో పడ్డట్లు టాక్. త్రివిక్రమ్ ఇదివరకే బన్నీతో జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి, అల..వైకుంఠపురములో లాంటి సక్సెస్ చూశాడు. ఇంకా ఆ కనెక్షన్ తోనే బన్నీ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. కథ కూడా సిద్ధమయ్యింది. అయితే లేటెస్ట్ గా గుంటూరు కారం ఫలితం తేడా కొట్టడంతో కథను మరింత డెవలప్ చేయాలి అని కండిషన్ పెట్టినట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో మరొకవైపు బోయపాటి బన్నీ కోసం కసిగానే హై వోల్టేజ్ మాస్ కథను సిద్ధం చేస్తున్నాడు. దీంతో ఈ ఇద్దరు దర్శకుల మధ్య పోటీ అయితే గట్టిగానే కనిపిస్తోంది. ముందుగా ఎవరు కథతో అల్లు అర్జున్ ని ఇంప్రెస్ చేస్తారో వారి తోనే ప్రాజెక్టును త్వరగా స్టార్ట్ చేసే అవకాశం ఉంది. మరి ఈ పోటీలో బోయపాటిని త్రివిక్రమ్ డామినేట్ చేస్తాడో లేదో చూడాలి.




# త్రివిక్రమ్ బ్లండర్‌ను బయటపెట్టిన డైరెక్టర్




సూపర్ స్టార్ మహేష్‌బాబు హీరోగా నటించిన గుంటూరు కారం సినిమా ఈ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం రిలీజ్‌కు ముందు ఆడియన్స్ లో భారీ అంచనాలను క్రియేట్ చేసింది. లాంగ్ గ్యాప్ తర్వాత త్రివిక్రమ్–మహేష్ కాం బినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో ఇండస్ట్రీ వర్గాల్లోనూ సినిమాపై ఆసక్తి నెలకొంది. కానీ థియేటర్లలో రిలీజ్ అయిన తర్వాత గుంటూరు కారం మూవీకి ఆశించిన రెస్పాన్స్ రాలేదు. ఫ్యామిలీ ఆడియన్స్, మహేష్ ఫ్యాన్స్ ను తప్పితే నార్మల్ ఆడియన్స్‌ను అంతగా మెప్పించలేకపోయింది. కానీ ఈ సిని మాలో మహేష్ మాస్ లుక్, క్యారెక్టరైజే షన్, డైలాగ్స్, డాన్స్.. అన్ని ఫ్యాన్స్ చేత విజిల్స్ వేయించాయి. టాక్‌తో సంబం ధం లేకుండా ఈ సినిమా రూ.230 కోట్లకు పైగా గ్రాస్ సాధించింది. ట్యాక్సీ వాలాని మళ్లీ దించుతున్నాడా? అయితే ఈ సినిమాపై ఇటీవలే సీనియర్ డైరెక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హీరోల ఇమేజ్ ను దృష్టిలో పెట్టుకుని సినిమా చేస్తే దెబ్బ అయిపోతామని అన్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్.. మహేష్ బాబు ఇమేజ్‌కు తగ్గట్లుగా మూవీ చేయాలని కిందా మీదా పడ్డారు. అందువల్లే గుంటూరు కారం రిజల్ట్ అలా వచ్చింది. అదే హీరో ఇమేజ్ ను పక్కన పెట్టి.. కథపై దృష్టి పెట్టుంటే సినిమా రిజల్ట్ వేరేలా ఉంటుంది. కథను నమ్ముకుని సినిమా చేస్తే ఎప్పుడు పరాజయం అనేది ఉండదు అని ఎస్వీ కృష్ణారెడ్డి అన్నారు. ఓ బ్యాంకు దోపిడీ నేను కథను నమ్ముకున్నప్పుడు ఏ సినిమా కూడా ఫ్లాప్ కాలేదు. హీరోల ఇమేజ్ కు తగ్గట్లుగా మూవీ చేయాలనుకున్నప్పుడు మాత్రం దెబ్బైపోయాను. బాలకృష్ణ ఇమేజ్ కు తగ్గట్లుగా సినిమా చేయాలని ప్రయత్నించడంతో ఆ కథ పక్కకు పోయింది. అందువల్లే టాప్ హీరో సినిమా ఫ్లాప్ అయింది. హీరోకు తగ్గట్లుగా ఎప్పుడూ సినిమా చేయకూడదు. కథని కథలాగే తీయాలి. యమలీల చిత్రంలో నేను కథ గురించే ఆలోచించాను. ఇంకేమి పట్టించుకోలేదు అని చెప్పారు. ఫ్యామిలీ ఎంటర్టైనర్లతో 90వ దశకంలో వరుస హిట్లు అందుకున్న దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి. ఆయన సినిమా అంటేనే హిట్ అనే స్థాయిలో అభిమానుల్లో అంచనాలు ఉండేవి. నాటి సినిమాలు ఇప్పటి వాళ్లకు కూడా పరిచయమే. ఫ్యామిలీ కథలను ఎస్వీ కృష్ణా రెడ్డి తీయడం, దానికి రికార్డులు బద్దలవ్వడం కామన్ గా తెలుగు ఇండస్ట్రీలో జరుగుతుండేది. ఇప్పుడు త్రివిక్రమ్ మూవీ టేకింగ్ ను కృష్ణారెడ్డి తప్పుపట్టడం టాలీవుడ్ లో హాట్ టాపిక్‌గా మారింది.

# జక్కన్న టీమ్ సెట్..

అయితే ఈసారి మాత్రం రాజమౌళి మహేష్ బాబు తో చేయబోయే సినిమా విషయంలో చాలా మార్పులు చేసినట్లుగా తెలుస్తోంది. జక్కన్న టీమ్ సెట్.. రిలీజ్ ఎప్పుడు? దర్శకధీరుడు రాజమౌళి తన తదుపరి ప్రాజెక్టును సూపర్ స్టార్ మహేష్ బాబుతో గ్రాండ్ గా పాన్ వరల్డ్ రేంజ్ లో తీసుకురావాలని ప్రణాళికలు రచిస్తూ ఉన్నాడు. ఈ సినిమా ఎప్పుడు స్టార్ట్ అవుతుంది ఎప్పుడు ఫినిష్ అవుతుంది అనే విషయాల కన్నా కూడా రాజమౌళి టీం గురించి ప్రస్తుతం ఎక్కువ స్థాయిలో చర్చలు మొదలయ్యాయి. ఎందుకంటే రాజమౌళి తన కెరీర్లో టీంను మార్చిన సందర్భాలు అయితే చాలా తక్కువ. వీలైనంతవరకు ఆయనతో వర్క్ చేసిన టెక్నీషియన్స్ మళ్లీ నెక్స్ట్ ప్రాజెక్టులకు కూడా కంటిన్యూ అవుతూ వస్తూ ఉన్నారు. అయితే ఈసారి మాత్రం రాజమౌళి మహేష్ బాబు తో చేయబోయే సినిమా విషయంలో చాలా మార్పులు చేసినట్లుగా తెలుస్తోంది. సినిమా బడ్జెట్ ఇప్పటికే 1500 కోట్లు అని రకరకాల గాసిప్స్ అయితే పుట్టుకొస్తున్నాయి. హాలీవుడ్ నుంచి ఒక ప్రముఖ నిర్మాణ సంస్థ కూడా ఈ సినిమా నిర్మాణంలో భాగం కానుంది అని వార్తలు వచ్చాయి. ఇక ఈ సినిమా టెక్నీషియన్స్ విషయంలో ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చిన రాజమౌళి మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి విషయంలో మార్పు లేదు. అయితే సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్ కాకుండా ఈసారి జక్కన్న పీఎస్ వినోద్ ను సెలెక్ట్ చేసుకోవడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇక మరొకవైపు రాజమౌళి ఎడిటర్ గా బాహుబలి వరకు కోటగిరి వెంకటేశ్వరరావు వర్క్ చేశారు. ఇక సినిమాకు శ్రీకర్ ప్రసాద్ వర్క్ చేయగా ఈసారి తమ్మిరాజును సెలెక్ట్ చేసుకున్నారు. విజువల్ ఎఫెక్ట్స్ సూపర్ వైజర్ గా బాహుబలి వరకు ఉన్న శ్రీనివాస్ మోహన్ కాకుండా ఈసారి కమల్ కన్నన్ రంగంలోకి దిగాడు. గతంలో ఈగ, మగధీర సినిమాలకు ఈయనే వర్క్ చేశారు. ఇక రైటర్ గా విజయేంద్రప్రసాద్ కథను సిద్ధం చేస్తున్నారు. కాస్ట్యూమ్ డిజైనర్ ఎప్పటిలానే రామ రాజమౌళి వర్క్ చేయబోతున్నారు. ఇక హీరోయిన్ విషయంలో మాత్రం లేటెస్ట్ గా రకరకాల గాసిప్స్ అయితే వస్తూ ఉన్నాయి. ఇండోనేషియా భామ చెల్సియా ఇస్లాన్ సెలెక్ట్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది అందుకు సంబంధించిన ఫోటోలు కూడా వవైరల్ అవుతూ ఉన్నాయి. ఇక ఈ ప్రాజెక్టును సమ్మర్ అనంతరం మొదలుపెట్టి 2026 ఉగాది సందర్భంగా విడుదల చేయాలి అనే ఆలోచనతో ఉన్నట్లుగా కూడా ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాలి అంటే ప్రాజెక్టు మొదలయ్యే వరకు ఆగాల్సిందే.



# పాక్ లో నీ అవ్వ తగ్గేదే లే



సోషల్ మీడియాలోని రీల్స్ మరియు షార్ట్ వీడియోలతో పుష్ప సినిమా లోని ఐకానిక్ స్టెప్స్ మరియు మ్యానరిజం మూమెంట్స్ ప్రపంచవ్యాప్తంగా తెగ పావులా రిటీని సొంతం చేసుకున్నాయి. పాక్ లో నీ అవ్వ తగ్గేదే లే అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప సినిమా ఎంతటి విజయాన్ని సొంతం చేసుకుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సోషల్ మీడియాలోని రీల్స్ మరియు షార్ట్ వీడియోలతో పుష్ప సినిమా లోని ఐకానిక్ స్టెప్స్ మరియు మ్యానరిజం మూమెంట్స్ ప్రపంచవ్యాప్తంగా తెగ పావులా రిటీని సొంతం చేసుకున్నాయి. శ్రీవల్లి పాటలో చెప్పు వదిలేసి వేసిన డాన్స్, నీ అవ్వ తగ్గేదే లే అంటూ గడమ కింద చేయి పోనిచ్చి చెప్పే డైలాగ్ ఇలా చాలా ప్రపంచవ్యాప్తంగా తెగ వైరల్ అయిన విషయం తెల్సిందే. ఇండియన్ సినిమాలకు పాకిస్తాన్ లో కూడా మంచి ఆదరణ లభిస్తూ ఉంటుంది అనే విషయం తెల్సిందే. ఆ 47 నిముషాలు అద్భుతం..! తాజాగా ఒక తెలుగు యూట్యూబర్ పాకిస్తాన్ లో పర్యటించిన సమయంలో అక్కడి వారితో తెలుగు సినిమాల గురించి మాట్లాడించడం జరిగింది. అప్పుడే పుష్ప సినిమా పేరు చెప్పగానే పాకిస్తాన్ వ్యక్తి అల్లు అర్జున్ స్టైల్లో నీ అవ్వ తగ్గేదే లే అంటూ హిందీ డైలాగ్ ను చెప్పాడు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవుతోంది. పాకిస్తాన్లో కూడా పుష్ప కి ఏ స్థాయి ఆదరన ఉందో దీన్ని బట్టి అర్థం అవుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అల్లు అర్జున్ ఫ్యాన్స్ ఈ వీడియోను తెగ షేర్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. ఇక పుష్ప సీక్వెల్ విషయానికి వస్తే ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో కీలక సన్నివేశాల చిత్రీకరణ జరువుతున్నారు. ఈ ఏడాది ఆగస్టులో సినిమాను విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. సీక్వెల్ కచ్చితంగా వెయ్యి కోట్ల మూవీ అంటూ మేకర్స్ నమ్మకంగా చెబుతున్నారు. బాలీవుడ్లో తెలుగు సినిమాలు రీమేక్ అయి హిట్టైన సినిమాలు చాలానే ఉన్నాయి. డబ్బింగ్ రూపంలోనూ టాలీవుడ్ సినిమాలు అక్కడి ప్రేక్షకుల్ని బాగాలే అల రించాయి. అయితే కొంత కాలంగా తెలుగు సినిమాలకు అక్కడ సక్సెస్ రేట్ తగ్గింది.

# మరో హీరో చంద్రముఖి

సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన బ్లాక్ బస్టర్ మూవీ చంద్రముఖి. ఈ సినిమా హారర్ కామెడీ చిత్రాల్లో ఓ ట్రెండ్ సెట్ చేసింది. చంద్రముఖి చిత్రంలో రజనీ మేనరిజం స్టైల్ తోపాటు జ్యోతిక నట విశ్వరూపం సినిమాను బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ చేసింది. గతేడాది ఈ మూవీ సీక్వెల్ గా చంద్రముఖి-2 తెరకెక్కింది. సీక్వెల్లో నటించడానికి రజనీ ఆసక్తి చూపించక పోవడంతో ఆయన స్థానంలో రాఘవ లారెన్స్ హీరోగా నటించారు. జ్యోతిక బదులు బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్ నటించింది.

తెలుగు, తమిళంలో మొదట ఈ సినిమాను తెరకెక్కించిన వాసునే సీక్వెల్ కు దర్శకత్వం వహించారు. గతేడాది సెప్టెంబర్ లో రిలీజైన ఈ చిత్రం బిగ్గెస్ట్ డిజాస్టర్గా నిలిచింది. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో ట్రోల్ చేశారు నెటిజన్లు. చూసిన సీన్సే మళ్లీ మళ్లీ చూసినట్లు ఉందని కామెంట్లు పెట్టారు. ఇక కంగన కూడా చంద్రముఖి రోల్ కు అస్సలు సెట్ కాలేదని అన్నారు. అయితే ఈ చంద్రముఖి సిరీస్ బాలీవుడ్ లోనూ తెరకెక్కిన విషయం తెలిసిందే. బీటౌన్ లో భూల్ భులయ్యా పేరుతో ఫస్ట్ పార్ట్ రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ అయింది. ఈ మూవీలో అక్షయ్ కుమార్ హీరోగా నటించగా, విద్యాబాలన్ తన యాక్టింగ్ తో అదరగొట్టింది. ఆ తర్వాత సెకండ్ పార్ట్ లో విద్యాబాలన్ బదులు టబు, అక్షయ్ కుమార్ బదులు కార్తీక్ ఆర్యన్ నటించారు. ఆ సినిమా కూడా సూపర్ హిట్ అయింది. ఇప్పుడు బాలీవుడ్ చంద్రముఖి మూడో పార్ట్ మొదలైంది. భూల్ భులయ్యా మేకర్స్.. ఫస్ట్ పార్ట్ లో నటించిన విద్యాబాలన్ ను మళ్లీ మూడో భాగానికి తీసుకున్నారు. ఈ విషయాన్ని నటుడు కార్తీక్ ఆర్యన్ ప్రకటించారు. షూటింగ్ కూడా మొదలైనట్లు చెప్పారు. దీపావళికి ఈ సినిమా విడుదల కానున్నట్లు వెల్లడించారు. అయితే బాలీవుడ్ మేకర్స్.. చంద్రముఖి సీక్వెల్స్ లో ఎక్కడా వాసు స్టోరీని తీసుకోకుండా కొత్త కథలు రాసుకుని తెరకెక్కిస్తుండడం గమనార్హం.

ఈ మూడో పార్ట్ లో కార్తీక్ ఆర్యన్ కు జోడీగా హీరోయిన్ కియారా అద్వానీనే కొనసాగుతుందో లేదో ఇంకా తెలియరాలేదు. నీస్ బాజ్మీ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ లో ఎల్నాజ్ నొరౌజీ, నసీరుద్దీన్ షా, సారా అలీ ఖాన్ , రాజ్పాల్ యాదవ్, బోమన్ ఇరానీ తదితరులు నటించనున్నారు. మరి భూల్ భులయ్యా 3లో మంజులికగా విద్యాబాలన్ ఎలా ఆకట్టుకుంటుందో చూడాలి.





# కన్నప్ప క్యామియో

ఈ మధ్యకాలంలో క్యామియో రోల్స్ సినిమాలలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. జైలర్ సినిమాలో మోహన్ లాల్, శివరాజ్ కుమార్ క్యామియో రోల్స్ చేశారు. ఆ రెండు పాత్రలని నెల్సన్ దిలీప్ కథలో భాగంగా కరెక్ట్ గా ఉపయోగించుకోవడం వలన ఆడియన్స్ ని బాగా కనెక్ట్ అయ్యాయి. స్టార్ యాక్టర్స్ అయిన కూడా కథకి యాప్ట్ అయ్యే విధంగా వాడుకుంటే కచ్చితంగా మూవీకి వారు ప్లస్ అవుతారు.

గతంలో బ్రూస్ లీ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి క్యామియో రోల్ పోషించిన సినిమాకి ఎలాంటి ఉపయోగం కలగలేదు. చిత్రానికి ఎక్స్ ట్రాగా వచ్చిన మైలేజ్ కూడా లేదు. తాజాగా ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వంలో వచ్చిన లాల్ సలామ్ మూవీలో సూపర్ స్టార్ రజినీకాంత్ క్యామియో రోల్ చేశారు. సినిమాని ఆయన పోస్టర్ పెట్టి ప్రమోట్ చేశారు. నిర్మాత కూడా రజినీకాంత్ ఉన్నారని భారీ బడ్జెట్ ఖర్చు పెట్టారు. అయితే లాల్ సలామ్ సినిమాకి రజినీకాంత్ స్టార్ ఇమేజ్ ఎలాంటి హైప్ తీసుకురాలేదు. మొదటి రోజు ఈ చిత్రానికి నామమాత్రపు కలెక్షన్స్ వచ్చాయి. లాల్ సలామ్ మూవీని రజినీకాంత్ పేరుతో ప్రమోట్ చేసిన, ట్రైలర్ సూపర్ స్టార్ మీద కట్ చేసి వదిలారు. అయితే ఈ చిత్రాన్ని సూపర్ స్టార్ మూవీగా మాత్రం ఆడియన్స్ తీసుకోలేదు. ఆ ప్రభావం కలెక్షన్స్ మీద స్పష్టంగా కనిపించింది.

ఇదిలా ఉంటే రెబల్ స్టార్ ప్రభాస్ మంచు విష్ణు భక్త కన్నప్ప సినిమాలో క్యామియో రోల్ పోషిస్తున్నారు. శివుడి పాత్రలో ప్రభాస్ కనిపిస్తాడని తెలుస్తోంది. మంచు విష్ణు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ప్రభాస్ తో పాటు మోహన్ లాల్ కూడా ఈ మూవీలో ఓ పాత్రలో కనిపించబోతున్నాడు. ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ తో కన్నప్ప సినిమాకి హైప్ వస్తుందని భావిస్తున్నారు.

ఇక లాల్ సలామ్ మూవీ తరహాలోనే కన్నప్పకి కూడా ప్రభాస్ క్యామియో హైప్ తీసుకు వస్తుందా లేదా అనే విషయం హాట్ టాపిక్ గా మారింది. క్యామియో రోల్స్ మాత్రమే కాకుండా సినిమా కంటెంట్ కూడా బలంగా ఉంటే కచ్చితంగా క్లిక్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. సూపర్ స్టార్ ఉన్నాడు కదా అని ప్రమోషన్స్ విషయంలో కూడా అశ్రద్ధ చూపిస్తే డ్యామేజ్ అయ్యే అవకాశం ఉందని లాల్ సలామ్ నిరూపించింది.

మంచు విష్ణు అలాంటి పొరపాటు చేయకుండా ఉంటే బెటర్. ప్రభాస్ ప్రస్తుతం రైజింగ్ స్టార్ గా ఉన్నాడు. తన స్టార్ డమ్ గ్లోబలైజ్ చేసుకుంటున్నాడు. కచ్చితంగా క్యామియో కలిసొచ్చే విషయమే. మరి ఈ ప్లస్ పాయింట్స్ ను మంచు విష్ణు ఎలా ఉపయోగించుకుంటాడో చూడాలి.











గద్దర్ అవార్డ్‌లు



ఫోటోలు: హర్షవర్ధన్


www.suryaa.com
cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED
శోభితా ధూళిపాళ